

పి.వి
సునీల్
కుమార్

# పర్యాటు

## పి.వి.సునీల్ కుమార్

హర్షల్ శౌర్య ప్రచురణలు
హైదరాబాద్

**SAYYATA** **(Novel)**

by **P.V. Sunil Kumar**

© *Author*

*First Publication:* ***2012***

*Copies:* ***1000***

*Copies available: All noted book shops*
*And*
*H.S. Publications, #3-5-694,*
*Flat No. 102, Srinivasa Residency,*
*Himayathnagar, Hyderabad-29*

*Price:* ***₹ 125***

*Cover illustration:* ***Kalaprapurna Sri Bapu***

*Cover Design:* ***Kishen Chandar @pammu***

*Layout Design: K. Ramakrishna*

*Printed at:* ***Vipla Computer Services****, Nallakunta,*
*Hyderabad-44*

# కథ కమర్షియల్! కథనం క్లాసికల్!

**ఒ**కప్పుడు కళింగాంధ్ర రచయితలందరికీ రావిశాస్త్రిగారిలా రాయడం సరదా. సరదా కాదు. రాస్తే అలాగే రాయాలనే వారంతా. కవితాత్మకంగా వచనం రాయడం ఉక్కిరిబిక్కిరిగా ఉపమానాలు వాడడం, వ్యంగ్యం పొదగడం... తప్పదనేవారు. వచనాన్ని వచనంగా రాయడం తప్పనేవారు. చప్పిడి కూడులా ఏంటా వచనం అంటూ చిరాకు పడేవారు. దాంతో వర్ధమాన రచయితలంతా శాస్త్రిగారిలా రచనలు చేసేందుకు రాత్రీపగలూ కష్టపడేవారు. పోటీ పడేవారు. ఆ పోటీలో నాకు తెలిసి కెఎన్‌వై పతంజలి గారొక్కరే గెలుపొందారు. తొలిరోజుల్లో ఆయన శాస్త్రిగారిలా రాసినా తర్వాత్తర్వాత 'పతంజలి మార్కు వచనం' పుట్టుకొచ్చింది. పాఠకుల్ని వెర్రెక్కించింది. రాస్తే గీస్తే పతంజలిలా రాయాలనే వారు తర్వాత.

వారు పోయారు.

ఆ రోజులూ పోయాయి.

తర్వాత తెలుగు వచనం నీరసంగా, నిశ్శబ్దంగా ఉంటూ కనిపించింది. ఎండాకాలంలో ఎండిపోయిన కొండవాగులా, కొండమీది కన్నీటి చారికలా కనిపించేది. వర్షం కురిస్తే బాగుణ్ను. ఉరుకులు పరుగులుగా వాగు ప్రవహిస్తే బాగుణ్ననుకుంటున్న సమయంలో ఓ కథ వచ్చింది. ఎవరో తెచ్చి ఇచ్చారు. ఎవరు పంపించారు? అనడిగితే పేరేదో చెప్పారు. సరిగా వినిపించుకోలేదు. తర్వాత చదువుదాం అనుకుంటూ చదవడంలో మునిగిపోయాను. బలే బాగుంది కథ. అచ్చం మా శాస్త్రిగారు రాసినట్టుగా ఉంది. మా పతంజలి వచనం పోగు చేసినట్టుగా ఉంది. రాసింది ఎవరంటూ పేరు చూశాను. **'పి.వి.సునీల్‌కుమార్'** అని ఉంది. వెంటనే ఫోన్ చేసి, కథ బాగుంది. కథనం బాగుంది. నాకిష్టమయిన కథనం అంటూ ఆయన్ని మెచ్చుకుని, వెంటనే ఆ కథను ప్రచురించాను. పత్రికలో కథ బాగుందంటూ చాలామంది నాకు ఫోన్లు చేశారు. మా కార్యాలయానికి మెచ్చుకుంటూ అనేక ఉత్తరాలు కూడా వచ్చాయి. తర్వాత దీపావళి ప్రత్యేక సంచికకు కథ రాయమంటే రాశారాయన. బాగుంది. ఈయన నవల రాస్తే బాగుణ్ణనుకున్నాను. అనుకున్నదే ఆలస్యం అడిగాను.

"రాస్తున్నాను సార్, పంపుతాను" అన్నారు సునీల్‌కుమార్.

ఓ నెలరోజుల తర్వాత పంపారు. అదే 'సయ్యాట'. చదివి చూద్దునో కథ కమర్షియల్. కథనం క్లాసికల్.

"మీనుంచి ఇలాంటి నవలా? నా ఊహకి మీరు అందడం లేదు" అన్నాను.

"మీ ఊహకి అందకూడదనే రాశాను" అని నవ్వారు సునీల్ కుమార్. తర్వాత ఇంకో మాట కూడా అన్నారు.

"మన పుస్తకాలు పబ్లిక్ లైబ్రరీలో ఉండాలి సార్! యూనివర్శిటీ లైబ్రరీలో కాదు"

మరి చర్చించదలచుకోలేదు. నవలను సీరియల్‌గా ప్రచురించడం ప్రారంభించాను. ప్రారంభం నుండి ప్రశంసలే ప్రశంసలు. నవల బాగుందంటూ ఒకటే మెచ్చుకోళ్ళు.

నవల ముగింపు గురించి పోటీలు కూడా నిర్వహించాం. దానికి కూడా పాఠకులు పెద్ద ఎత్తున స్పందించారు. దీంతో సంపాదకుడిగా నేనొకటి తెలుసుకున్నాను. పాత్రల్ని కళ్ళకు బొమ్మ కట్టిస్తే మహిళా పాఠకులు ఎక్కువగా చదువుతారు. ఆ పాత్రలను సొంతం చేసుకుంటారు. అలాగే ఉద్రేకంగా, ఉద్వేగంగా ప్రవర్తించే పాత్రలంటే పురుష పాఠకులు ఇష్టపడతారు. వాటిని ప్రేమిస్తారు. ఇది రచయితగా ముందే గ్రహించారు సునీల్ కుమార్. అందుకు హ్యాట్సాఫ్.

వస్తువు బాగుంటే శిల్పందేముంది. బాగానే రూపుదిద్దుకుంటుంది. కథలో పడిపోతాం. కొట్టుకుపోతుంటాం. అలాంటప్పుడే జుత్తుపట్టి ఆపి, ఓ నిజం చెబితే ఝల్లుమంటాం. ఝల్లుమనిపించడం గొప్ప రచయితల లక్షణం. ఆ లక్షణం సునీల్ కుమార్‌గారికి పుష్కలంగా ఉంది.

"చనిపోవడం అంటే ఆ రోజు కేబుల్ రాకపోవడం. పేపర్ రాకపోవడం. మాట్లాడ్డానికి ఎవరూ దొరక్కపోవడం"

"తోట రాముడు వాడికి పనికొచ్చే వరకే కమ్యూనిస్టు. యువరాణితో పెళ్ళయ్యాక వాడు రాజవుతాడు. కానీ రాజ్యంలో పేదలకి ఆస్తంతా పంచేయడు."

– ఇలాంటి నిజాలు ఈ నవల్లో బోల్డన్ని ఉన్నాయి. నిజాలు తెలుసుకోవడం పాఠకులకు అత్యవసరం. అయోమయంలో, అవివేకంలో, అబద్ధాల్లో బతుకుతూంటే ఒక్కసారి ఈ నవల చదవండి! చాలు ఇలా బతక్కూడదనిపిస్తుంది. ఆ అనిపించడమే రచన లక్ష్యం. ఆ లక్ష్యాన్ని నెరవేర్చారు సునీల్‌కుమార్. అందుకు అభినందనీయులు


**జగన్నాథ శర్మ**

ఎడిటర్: నవ్యవీక్లి

# సంచలనాల సయ్యాట

రచనకి రెండు ప్రయోజనాలుంటాయి. వినోదం, వికాసం. వినోదం అంటే అందరికీ తెలిసినదే. వికాసం అంటే పెదబాలశిక్షలా పాఠాలు చెప్పటం కాదు. రచయిత తన దృక్కోణంలో తెలుసుకున్న విషయాన్ని పాఠకుడికి ఆవిష్కరించడం. ఇందులో రచయిత లక్ష్యం సమాజహితం అయి ఉంటుంది.

ఇదే పని పాత్రికేయుడు కూడా చేస్తాడు. కానీ పాత్రికేయుడి ప్రజంటేషన్ వేరు. ఒక నిర్దుష్టమైన విషయాన్ని సూటిగా చెప్పి ఊరుకుంటాడు. రచయిత ఒక సార్వత్రిక విషయాన్ని పాత్రలద్వారా, సంఘటనల ద్వారా, వారి సంభాషణల ద్వారా చెబుతాడు.

ఉదాహరణకి గురజాడ కన్యాశుల్కాన్ని నిరసిస్తూ ఆ పేరుతో నాటకాన్ని రాశారు. అదే పని చేసే పాత్రికేయుడు ఆ ప్రాంతంలో జరిగిన కన్యాశుల్క వివాహాన్ని రిపోర్టు చేస్తాడు. ఆ వార్త వల్ల తక్షణ ప్రయోజనం ఉండవచ్చు. కానీ వందేళ్ళ తరువాత ఆ వార్తని ఎవరైనా తలుచుకునే అవకాశం దాదాపులేదు. కానీ కన్యాశుల్కం ఇప్పటికీ నిలబడి ఉంది. తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం ఉంటుంది.

ఇదంతా ఎందుకు చెప్పాల్సివచ్చిందంటే సయ్యాటతో నాకు ఎదురైన అనుభవాలు అలాంటివి.

కేవలం వినోదం కోసం రాసిన రచనకు, రచయితకు మన్నిక తక్కువ. పీచుమిఠాయిలా దట్టంగా కనిపించినా అందులో సరుకులేనపుడు చప్పున అణిగి పోయి అదృశ్యమైపోతాయి. ప్రయోజనం ఉన్న రచనను పాఠకులు ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు. ఆదరిస్తారు. రచనకు ప్రయోజనం పాఠకుల ఆదరణ, వారిలో ఓ ఆలోచన రేకెత్తించడం.

నేను సయ్యాట రాసిన తరువాత అభిప్రాయం కోసం ఓ మిత్రుడికి ఇచ్చాను. ఆయన చదివి " చాలా బాగా రాశారు. ధైర్యంగా కూడా రాశారు. కానీ ఇది ప్రచురించాలంటే పబ్లిషర్‌కి, ఎడిటర్‌కి దమ్ము ఉండాలి. ధైర్యం ఉండాలి. మగాళ్ళై ఉండాలి" అన్నాడు.

ఎందుకు అలా అన్నారని అడిగితే ఆయన "మీరు బెజవాడ కమ్యూనిస్టులమీదా, మావోఇస్టులమీదా చాలా కామెంట్లు చేశారు. అలాగే ఫాక్షనిస్టు సూరి హత్యను గుర్తుచేసేలా ఎపిసోడ్ ఉంది. ఇవి చాలవన్నట్టు బెంగుళూరు బాబాని కూడా ఉతికేశారు. రాయడానికి మీకు ధైర్యం ఉండొచ్చు. ఆదరించడానికి పాఠకులకు అభి

రుచి ఉండొచ్చు. అచ్చు వేయాలంటే గుండెకాయ ఉండాలి. బృహన్నల పత్రికకు కాక దమ్మున్న పత్రికకు పంపండి. ఆ భాగాలు తీసేస్తే ఇది మంచి కమర్షియల్ నవల. కానీ అవే ఈ నవలకి ఆత్మ. ఆ భాగాలు లేకపోతే ఇది జస్ట్ పల్ప్" అన్నాడాయన.

నిజమే.... నా దృక్కోణంలో నేను రాస్తాను. కానీ దానివల్ల వేరొకరు ఎందుకు ఇబ్బంది పడాలి? ఆ ఆలోచనతోనే వివాదాస్పదమనుకున్న ఎపిసోడ్లలో అంశాలను ఎర్రరంగుతో హైలైట్ చేసి ఆంధ్రజ్యోతి యండీ రాధాకృష్ణ గారిని కలిశాను. ఈ విషయాలు పబ్లిష్ చేయడం వల్ల మీపత్రిక వివాదాలు ఎదుర్కోవాల్సి వస్తుందేమో, నావల్ల ఎవరికీ ఇబ్బంది కాకూడదని మీకు ముందే ఈ భాగాలు చూపిస్తున్నాను. ఇవి తీసేయాలి అంటే నేను నవలగా విడుదల చేసుకుంటాను అని చెప్పాను ఆయనకి.

"వివాదమంటే ఏమిటి? మీరు చెప్పదలుచుకున్నది పదిమంది చర్చించడం. రచయితగా మీకు అదేకదా కావాలి. ఇబ్బందులొస్తాయని నేను ఆలోచించి ప్రచురించడం ఆపను. కానీ మా ఎడిటర్కి నచ్చకపోతేనే వేసుకోను" అన్నారు ఆయన సూటిగా, ధైర్యంగా.

ఆయన నిర్మొహమాటం నాకు నచ్చింది. ఇక ఎడిటర్ జగన్నాధశర్మ ఇంకా నిర్మొహమాటస్తుడు. నేను ఇంతకుముందు కథ పంపితేనే "బాగుంటే వేసుకుంటాను. లేకపోతే వచ్చేవారం వచ్చి పట్టుకుపొండి" అన్నాడు.

ఆ తర్వాత కథ మీకు తెలిసిందే. సయ్యాట నవ్యలో ధారవాహికంగా రావడం, పాఠకులు విశేషంగా ఆదరించి పట్టం కట్టడం. చివరికి సీరియల్ ముగిసిన తరువాత, నవ్యలో ఏదో పోటీ పెట్టి మీకు నవ్య పత్రిక ఎందుకు నచ్చింది అని అడిగితే "సయ్యాట లాంటి సీరియల్ ప్రచురించినందుకు" అని రాశారంటే.... ఏమిచ్చి పాఠకుల రుణం తీర్చుకోగలను? మరో మంచి నవల రాసితప్ప.

నేను ఇంటర్వ్యూలో చెప్పినట్టు పత్రిక కంటే రచయితా, రచయితకంటే అతడి రచనా, అతడి రచన కంటే దాన్ని ఆదరించే పాఠకులు గొప్పవారు. పత్రికలు రచయితలను సృష్టించలేవు. కానీ అతడిని ఆవిష్కరించగలవు. పరిచయం చేయ గలవు. అందుకు రాధాకృష్ణగారికి, జగన్నాధశర్మ గారికి కృతజ్ఞతలు.

నవల బాగుండకపోతే వేసుకోను అన్న రాధాకృష్ణగారే తర్వాత మీ నవలకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. కనీసం మరో మూడు నవలలు అన్నా మన పత్రికకు రాయండి అనడం గొప్ప కాంప్లిమెంట్.

ఇక నా జీవితంలో అన్నిటికంటే గొప్ప గౌరవం కారా మాష్టారు ఫోన్ చేసి "మీరు ఇంటర్వ్యూలో చెప్పిన ప్రతీ విషయంతోనూ నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను" అనడం.

అలాగే ఎంతో ఆనందించిన విషయం రావిశాస్త్రిగారి వచనంతో, పతంజలిగారి వచనంతో నా రచనా శైలిని పోల్చడం. ఇంతకంటే ఏ అవార్డూ గొప్పది కాదు. వారిద్దరూ నాకు ఆరాధ్యులు. వారి రచనలు ఎన్నిసార్లు చదువుతానో నాకే తెలీదు. రావిశాస్త్రి,పతంజలి గార్లంటే నాకు అంత ఇష్టం, గౌరవం. ఎంతో వినయంగా ఈ గౌరవాన్ని స్వీకరిస్తున్నాను. వారి ఛాయలు నా శైలిలో కనిపించినా అది నాకు ఎంతో గర్వ కారణం.

మరి ఆమాట వేరే ఎవరు అన్నా ఇంత గౌరవం కాదు. నమ్మేవాడ్ని కూడా కాదు. పేగుకాలినవాసన, గూడుబండిలో నాన్న, పులిలాంటి గొప్ప కథలు రాసిన రచయిత, నిజంగా 'ఎడిటర్', రచన వాశీ, పాఠకుడి నాడీ పట్టిన జగన్నాథశర్మగారు. అందుకే అది అంత గొప్ప గౌరవం.

రచయితగా నాకు అన్ని రకాలుగా తృప్తిని ఇచ్చిన నవల సయ్యాట. నేను అనుకున్నవన్నీ యథాతథంగా మీ ముందుకు వచ్చాయంటే దానికి కారణం సరైన పత్రికకి పంపమని ఆ మిత్రుడు ఇచ్చిన సలహా. ఆయనకి కృతజ్ఞతలు.

ప్రతీ ఎపిసోడ్‌లో మంచీ చెడూ చెప్పే నా ఆత్మమిత్రులు సతీష్ చందర్ గార్కీ, ముఖచిత్రాన్ని అందించిన కళాప్రపూర్ణ బాపుగారికి, కవర్ పేజీ అలంకరించిన కిషన్ చందర్ అలియాస్ పమ్ముకీ, మిత్రులు రమ్యసాహితీ సమితి  మూర్తి గారికీ కృతజ్ఞతలు.

ఎంతో ఆదరించిన పాఠకులకు... నమస్సుమాంజలి..

మీ

**పి.వి.సునీల్ కుమార్**

# సయ్యాట

“ఎప్పటికప్పుడు తాజా వార్తలతో, అందరికంటే ముందు మీముందుకు వచ్చే సమాచార స్రవంతి టీవీ ట్వంటీఫోర్... మళ్ళా వచ్చే బులెటిన్‌లో కలుద్దాం.. అంతవరకూ సెలవ్ మీ సీతారెడ్డి” అని ఆమె ముగించగానే ఆమె మీదున్న కెమెరా ఫోకస్ ఆఫ్ అయి రికార్డెర్ సిగ్నేచర్ క్లోజింగ్ క్లిప్ ప్రసారం ప్రారంభమయింది.

వార్తలు చదివే, చర్చలు చేసే ఆ రూమ్‌లోంచి చెప్పుల్తోనే బయటకు వచ్చింది సీతారెడ్డి. సాధారణంగా అందరూ ఆ గదిలోకి వెళ్లేముందు మేకప్ వేసుకుని, చెప్పుల్ని వదిలి వెళ్తారు. కానీ సీత చాలా స్పెషల్. ఆమె చెప్పులు,మేకప్ దేన్నీ వదలదు. ఆమెని వారించే ధైర్యం న్యూస్ ప్రొడ్యూసర్ కానీ, మరొకరు కానీ చెయ్యరు. దానికి చాలా కారణాలున్నాయి.

ఆరేడు నెలల క్రితం వరకూ ఆమె మామూలు అమ్మాయి. అందరిలానే వార్తలు చదివే ఓ న్యూస్ యాంకర్. కానీ ఆ తరువాత కాలంలో ఆమె పలుకుబడి విపరీతంగా పెరిగింది. ఓ రోజు ఏదో పని ఉండి యండీ చాంబర్‌లోకి బెల్ కొట్టకుండా వెళ్ళిన ఓ రిపోర్టర్ కి చాలా పెద్ద షాక్ తగిలింది. యండీ చెయిర్‌లో కూర్చుని ఉంది సీతారెడ్డి. అయితే ఒక్కతే కాదనుకోండి. అదే కుర్చీలో యండీ కూడా ఉన్నాడు. ఇద్దరూ ఒకటే కుర్చీలో సర్దుకున్నారు. కాకపోతే తన బరువు ఆ అమ్మాయి మోయలేదనే మానవతా దృక్పథంతో ఆమె బరువును కూడా తనే మోస్తున్నాడు యండీ. తన ఒడిలో ఇంత చోటిచ్చాడు. ఆమెకు కూడా అతడి మానవతా దృక్పథం నచ్చినట్టుంది. దాన్ని అతడి నోరు తీపిచెయ్యడం ద్వారా వ్యక్త పరుస్తోంది. కాకపోతే సమయానికి వేరే మిఠాయి అందుబాటులో లేకపోవడంతో మిఠాయిపొట్లంలా ఉండే తన మూతినే దానికి వాడుతోంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=891**